క్లుప్తంగా

1200 కుటుంబాలకు పండుగ సరుకులు

నవాబుపేట: మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారీ, కుటుంబ సభ్యులు ఇంటింటికీ పండుగ సరుకులు పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు పన్నెండు వందల కుటుంబాలకు పది రకాల సరుకులు టోకెన్ పద్ధతిలో అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో సుధాకరాచారీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అయోధ్య అక్షతల అందజేత



దేవరకద్ర: అయోధ్య అక్షతలను ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి దంపతులకు నాయకులు ఆదివారం అందజేశారు. ఈ మేరకు చిన్నచింతకుంట మండలం దమగ్నపూర్‌లోని ఎమ్మెల్యే స్వగృహానికి జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు జి.చంద్రయ్య, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అక్షతలు తీసుకెళ్లారు.

రాత్రివేళ కరెంట్ కోత



బాలానగర్: మండలకేంద్రంలో ఆదివారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిపి సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే..మండల కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్డులో ఓ పోల్ కారు ఢీకొనగా విరిగిపోయింది. అయితే మధ్యాహ్నం నుంచి విద్యుత్ సరఫరా యథావిధిగా అలాగే కొనసాగగా... సాయంత్రం 6గంటల సమయంలో మరమ్మతు కోసం సిబ్బంది సరఫరా నిలిపివేశారు. దీంతో పట్టణమంతా దాదాపు రెండుగంటల పాటు కరెంట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పండుగ సమయంలో ఇలా సాయంత్రం వేళ సరఫరా నిలిపి పనులు చేపట్టడమేంటని ఆందోళన వ్యక్తం చేశారు. విషయంపై ఏఈ చంద్రశేఖర్‌ను పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

మక్తల్ నుంచి అయోధ్యకు బైక్‌పై..

మక్తల్: మండలంలోని సత్యవార్ గ్రామానికి చెందిన గుండ్లకుంట నారాయణ, చంద్రకాంత్ కలిసి ఆదివారం మక్తల్ నుంచి అయోధ్యకు బైక్‌పై తరలివెళ్లారు. అంతకుముందు స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 22నఅయోధ్యలో రాముడి విగ్రహప్రతిష్ఠాపన సందర్భంగా బయలుదేరి వెళ్లారు. వీరికి వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కర్నిస్వామి, కావలి వెంకటేష్, భీంరెడ్డి, వాకిటి శేషగిరి, ప్రభాకర్, ఉపాధ్యాయులు తులశప్ప, భీమేష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కణతి తొలగింపు

నారాయణపేట రూరల్: మండలంలోని బైరంకొండకు చెందిన నర్సమ్మ అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరింది. అయితే పరీక్షించిన వైద్యులు ఆమె కడుపులో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఆదివారం ఆపరేషన్ చేసి 10కిలోల క్యాన్సర్ గడ్డను తొలగించారు. పాలమూర్ పట్టణానికి చెందిన వైద్యులు రాజ్‌కుమార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

మాగనూర్: మండలంలోని వర్కూర్ నుంచి నేరడగం గ్రామానికి బీటీరోడుపై పలుచోట్ల మలుపు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణికులు వెళ్లడానికి జంకుతున్నారు. ఈ మార్గంలో గతంలో చాలా ప్రమాదలు కూడా సంబంవించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పదించి మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

క్రీడాదుస్తుల పంపిణీ

మరికల్: సూర్యచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రీడాకారులకు ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్ క్రీడ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గ్రామీణ క్రీడల్లో రాణిస్తేనే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఇందుకు తమ ఫౌండేషన్ తరపున అన్నివిధాల సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హరిష్, సూర్యప్రకాష్, రామకృష్ణ, రాజు, కృష్ణయ్య, ఆంజనేయులు, గోవర్ధన్, మొగులప్ప, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.





జడ్చర్లలో లక్ష్మీవెంకటేశ్వర కాలనీలో భోగిమంటలు



రుద్రారంలో ట్రాక్టర్ లాగుతున్న గ్రామస్తుడు



జిల్లాకేంద్రం గోల్డెన్‌హిల్స్ కాలనీలో..

ఆనందోత్సాహాల భోగి



ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో భోగి వేడుకలు



దేవరకద్రలో..



జడ్చర్లలో భోగిపళ్ల ఉత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో ఆదివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోల్డెన్‌హిల్స్, టీచర్స్‌కాలనీ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంతోపాటు ఇతర కాలనీల్లో భోగి పండుగను పురస్కరించుంకొని మంటలు వేశారు. చెడును మంటల్లో వదిలి మంచిని గ్రహించాలని, ఈ ఏడాది అందరికి శుభం కలగాలని పలువురు ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో భారత్ జాగృతి ఆధ్వర్యం భోగి వేడుకలు నిర్వహించారు. భోగి మంటలు వేసుకొని వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకట్రాంమూర్తి, పట్టణ అధ్యక్షుడు జేపీ శ్యాంప్రసాద్, సుప్రభాత్ హెల్త్‌క్లబ్ కన్వీనర్ పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండలంలో కేంద్రంలో ఆదివారం భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామున పలువురు తమఇంటి ముందు భోగి మంటలు వేసుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. భోగి స్పెషల్‌గా నల్ల నువ్వులతో చేసిన జొన్న రొట్టెలను ఆరగించారు. పండుగా నేపథ్యంలో ఎక్కడెక్కడో బతుకు తెరువు కోసం వెళ్లిన వారంతా ఒక దగ్గరకు చేరడంతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయి.

జడ్చర్ల టౌన్: పట్టణంలో భోగి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. తెల్లవారుజామునే కాలనీల్లోని ముఖ్య కూడళ్లలో పాతకలప, రేగికంపలతో భోగిమంటలు వేశారు. ఐదేళ్లలోపు బాల బాలికలకు కొందరు ఉదయం, మరికొందరు సాయంత్రం భోగిపళ్లను పోసి భోడాల ఉత్సవం జరిపించారు. మహిళలు ఇంటిముందు రంగవల్లులను తీర్చిదిద్దారు.

నవాబుపేట: రుద్రారంలో ఆదివారం ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. సంక్రాంతికి ప్రత్యేకమైన ట్రాక్టర్ లాగు పోటీలు, గుండు ఎత్తుడు, తాడులాగు పోటీలు జరిగాయి. కార్యక్రమాల్లో సర్పంచ్ లలితమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణగౌడ్, యాదయ్యగౌడ్, రవీందర్, వెంకటేష్, అశోక్, సత్యం తదితరులు ఉన్నారు.

బసవేశ్వరుడి మార్గం అనుసరణీయం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బసవేశ్వరుడి మార్గం అనుసరణీయమని వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పోకల శివుడు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో బసవేశ్వరుడి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం జంగమ మహేశ్వర స్వామి బసవ వచనలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు వజ్రలింగం, శంకరలింగం, సిద్దిరామప్ప, ఉమాపతి, రాజసింహుడు, నాగభూషనం, వీరభద్రయ్య, ఉమాపతి, మల్లికార్జున్, రవీందర్, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మైలారం మల్లన్నకు పూజలు



దేవరకద్ర: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పాత కార్యాలయం వద్ద ఉన్న మైలారం మల్లన్న దేవునికి ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. కురుమ యాదవులు డోలు చప్పుళ్లతో దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. పలువురు మహిళలు ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించారు.

సమాజానికి జ్ఞానసంపద అందించండి



నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: సమాజానికి జ్ఞానసంపదను అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. మౌంట్ అబూ నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ప్రసాదాన్ని అందించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వారు ఎంచుకున్న మార్గం సమాజానికి మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీ మహాదేవి, అనసూయ, వీరమణి, సులోచన, ఉమామహేశ్వరి, భారతి, స్వరూప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ సంఘం, కళాశాల లెక్చరర్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు



మహబూబ్‌నగర్ న్యూటౌన్(హన్వాడ): మండల పరిధిలోని గొండ్యాల సమీపంలో వెలసిన స్వయంభు తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు స్థానిక సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 12 నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఆదివారం బండ్లు తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎన్‌పీ.వెంకటేశ్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. రఘురాంగౌడ్, వెంకటయ్య, వెంకటాద్రి, రామకృష్ణ, పాల్గొన్నారు.

రాజముద్ర చిహ్నం.. పూర్తి చేయరూ..!



అర్చ్ పై భాగంలో నలువైపులా అసంపూర్తిగా భారత రాజముద్ర చిహ్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: సుందరీకరణలో భాగంగా సుమారు ఆరు నెలల క్రితం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ జంక్షన్ వద్ద చిన్న పార్కును ఏర్పాటు చేశారు. అందులో ఆర్చ్ నిర్మించి ఎడమవైపు సుభాష్‌చంద్రబోస్, కుడివైపు గౌతమబుద్ధుడి విగ్రహాలను పెట్టారు. అయితే వీటికి పై భాగంలో భారత రాజముద్ర చిహ్నాన్ని ఇప్పటికీ మున్సిపల్ అధికారులు పూర్తి చేయలేకపోయారు. వాస్తవానికి శాసనసభ ఎన్నికల కోడ్‌ను గత నెల 5న ఎత్తేశారు. 40 రోజులైనా తిరిగి అటువైపు ఎవరూ కన్నెత్తి చూడలేదు. నలువైపులా సింహాల ముఖ భాగం మాత్రమే పెట్టి అది కూడా అసంపూర్తిగా వదిలేశారు. ఇప్పటికైనా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని రాష్ట్ర దళిత పాంథర్స్ సొసైటీ అధ్యక్షుడు పట్నం చెన్నయ్య ఒక ప్రకటనలో కోరారు. దీనిపై మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకుని అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

శాంతికుమార్‌కు టికెట్ ఇవ్వాలి

జడ్చర్ల టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానానికి సంబంధించి బీజేపీ బీసీ అయిన బండారు శాంతికుమార్‌కే టికెట్ ఇవ్వాలని బీసీ విద్యార్థిసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్ కోరారు. ఆదివారం జడ్చర్లలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్ని పార్టీలు గుర్తించాలన్నారు. ముఖ్యంగా గత రెండు పార్లమెంట్ ఎన్నికల్లోనూ సీటు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇతరులకోసం త్యాగం చేసిన బీసీ నాయకుడు బండారి శాంతికుమార్‌కు బీజేపీ ఈ పర్యాయం కచ్చితంగా టికెట్ కేటాయించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు సైతం బీసీలకు టికెట్ ఇచ్చే విషయాన్ని ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు ప్రవీణ్, నాని పాల్గొన్నారు.

పేరుకే ప్రాంగణం..ఆటలకు దూరం



తుంకినీపూర్ వద్ద బోర్డు మాత్రమే ఏర్పాటు



సంకలమద్దిలో గ్రామానికి దూరంగా..


అడ్డాకుల: గ్రామాగ్రామాన గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పేరుకే అన్న చందంగా మారాయి. చాలా చోట్ల ఆటలకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయలేదు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లో రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు ఖర్చు చేసి క్రీడా ప్రాంగణాల వద్ద కేవలం బోర్డులు మాత్రమే ఏర్పాటు చేతులు దులుపుతున్నారు. 90 శాతం ప్రాంగణాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా ఆట పరికరం ఏర్పాటు చేయలేదు. చాలాచోట్ల ప్రాంగణాలకు ప్రభుత్వ స్థలాలు గ్రామానికి దగ్గరలో లేకపోవడంతో కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేయడంతో అక్కడ బోర్డులు తప్పా మరొకటి కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు.

జై శ్రీరామ్..



దేవరకద్ర: ఇంటింటికీ జై శ్రీరామ్ అంటూ నినాదాన్ని రాసే కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని గద్దెగూడెంలో చేపట్టారు. ఈ నెల 22 న అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిరంలో శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ఠ చేస్తుండడంతో గ్రామ గ్రామాన శ్రీరామ నామం మార్మోగుతోంది. ఒక పక్క అయోధ్య అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేస్తుండగా మరో పక్క ఇంటి ఇంటి గోడపై జైశ్రీరామ్ అంటూ రాసే కార్యక్రమం చేపడుతున్నారు.

సంక్రాంతి వేడుకలకు ముస్తాబు



బాదేపల్లి పెద్దగుట్ట



చెన్నకేశవస్వామి



ఈదమ్మ ఆలయంలో..

జడ్చర్ల టౌన్: సంక్రాంతి వేడుకలకోసం బాదేపల్లి పెద్దగుట్ట ముస్తాబైంది. గుట్ట మధ్యభాగంలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో మకర సంక్రాంతి పురస్కరించుకుని ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలలో భాగంగా స్వామికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పట్టణవాసులు, చెన్నకేశవుడి భక్తులు తరలివస్తారు. ఉదయం నుంచి సాయంత్రం పొద్దుపోయేదాకా భక్తుల సందడి నెలకొంటుంది. పట్టణంలోని బండమీదికృష్ణారెడ్డి ఇంటి నుంచి ఉద్దాలను ఊరేగింపు ఉంటుంది. వాటని తీసుకువచ్చి స్వామి ఉద్దాల మండపంలో సమర్పిస్తారు. అనంతరం గుట్ట చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో శకటోత్సవం జరుపుతారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు గుట్టకింద ఉన్న ఈదమ్మ అమ్మవారిని దర్శించుకోవటం, బోనాలు సమర్పించటం చేస్తారు. దీంతో ఈదమ్మ ఆలయాన్ని సైతం ముస్తాబు చేశారు. మండలంలోని మర్రిచెట్టుతండ ఆంజనేయస్వామి ఆలయంలోనూ సంక్రాంతి ఉత్సవాలకోసం ఆలయాన్ని ముస్తాబు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఎండ్ల బండ్ల ఊరేగింపు, పూజలు చేసేందుకు గ్రామ ఆలయాలు ముస్తాబు చేశారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

భూత్పూర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక శ్రీ ఆంజనేయ దేవాలయం ఎదుట ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కౌన్సిలర్ తహసీన్ ఫాతిమా, ఫారూఖ్, రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరేందర్, శివకుమార్, కెంద్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిగట్లలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తమన్న గౌడ్, మన్నం, సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

క్రీడలతో మానసికోల్లాసం



మద్దిగట్లలో ..



చెన్నంగులగడ్డలో క్రీడాకారులతో ప్రజాపతినిధులు, నాయకులు



గార్లపహాడ్‌లో వాలీబాల్ పోటీలు

భూత్పూర్: ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఆదివారం మద్దిగట్లలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ ప్రియాంక, ఓంకార్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విండో డైరక్టర్ రాంరెడ్డి, శివ, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలానగర్: చెన్నంగులగడ్డ, చింతకుంట తండాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లు ఆదివారం ముగిశాయి. చెన్నంగులగడ్డలో టోర్నమెంట్ నిర్వహణ, మొదటి బహుమతి నగదును డీజే శ్రీను, ద్వితీయ బహుమతి నగదు సర్పంచ్ రవి సమకూర్చారు. విజయం సాధించిన వారికి కేఎస్ఆర్ వెంకట్ రెడ్డితో కలిసి బహుమతులు అందజేశారు. చింతకుంటలో మొదటి బహుమతి నగదును జెడ్పీటీసీ కల్యాణి, ద్వితీయ బహుమతి రవి అందజేశారు.

కోయిల్‌కొండ: యువకులు క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారవుతారని గార్లపహాడ్ సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం గ్రామంలో నాయినోళ్ల మల్లేష్‌గౌడ్ స్మారకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు శ్రీహరిగౌడ్, దస్తగిరి, సత్యారెడ్డి, వెంకట్రామిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీస్తాయని బీజేపీ నాయకురాలు బాలత్రిపురా సుందరీదేవి అన్నారు. ఆదివారం రాయపల్లిలో దివంగత వీఏఓ రామస్వామిగౌడ్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మట్లాడారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ పాలెం ప్రవీణ్‌గౌడ్ నాయకులు, ప్రజాప్రతినిధులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.